క్లుప్తంగా

ఇంటి వద్దకే రాములోరి తలంబ్రాలు

మణుగూరురూరల్: ఏప్రిల్ 6వ తేదీన జరగబోయే భద్రాచలం సీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని తలంబ్రాలను ఆర్టీసీ కార్గో ద్వారా ఇంటి వద్దకే చేర్చేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆర్టీసీ మణుగూరు డిపో మేనేజర్ శ్యాంసుందర్ తెలిపారు. సంబంధిత పోస్టర్లను శుక్రవారం డిపో ఆవరణలో ఆయన ఆవిష్కరించారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ.. మణుగూరు డిపో పరిధిలోని మండలాల భక్తులు రాముల తలంబ్రాల కోసం రూ.151లు ఆన్‌లైన్ ద్వారా కానీ, ఏజెంట్ కౌంటర్ల ద్వారా కానీ చెల్లించి బుక్ చేసుకోవాలన్నారు. తలంబ్రాల బుకింగ్ కోసం మణుగూరు 9951449252, మొండికుంట 7680077853, అశ్వాపురం 9951781268, ఏడూళ్లబయ్యారం క్రాస్ రోడ్ 9392525515, కరకగూడెం 7702720721, మణుగూరు డిపో 9154298582 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

రేపు ఎప్‌సెట్ మోడల్ పరీక్ష

బూర్గంపాడు: సారపాకలోని బ్రిలియంట్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీ ఆదివారం ఎప్‌సెట్ మోడల్ పరీక్ష నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మన్ బి.నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో జిల్లాస్థాయిలో నిర్వహించనున్న ఈ ఎప్‌సెట్ మోడల్ పరీక్షకు హాజరు కావాలనుకునే విద్యార్థులు 9866283566, 9705137128 నంబర్లను సంప్రదించాలని కోరారు.

26న చర్ల జీపీలో వేలం పాటలు

చర్ల: గ్రామ పంచాయతీలో జంతువధ, షాపింగ్ కాంప్లెక్స్, మార్కెట్ ఆశీలు, పశువుల సంతలకు 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ నెల 26న వేలం పాటలు నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి టి.సురేష్ శుక్రవారం ఓ ప్రకటలో తెలిపారు. వేలం పాటలలో పాల్గొనే వారు జంతువధ రుసుం వసూలుకు రూ.10 వేల డిపాజిట్, రూ.20 వేల సాల్వెన్సీ, షాపింగ్ కాంప్లెక్స్‌కు రూ.30 వేల డిపాజిట్, రూ.లక్ష సాల్వెన్సీ, మార్కెట్ ఆశీలు వసూలుకు రూ.లక్ష డిపాజిట్, రూ.లక్ష సాల్వెన్సీ, పశువుల సంతకు రూ.2 లక్షల డిపాజిట్, రూ.3 లక్షల డిపాజిట్ చొప్పున జమ చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ వేలం పాటల్లో షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు మాత్రమే పాల్గొనాల్సి ఉంటుందని, కుల ధ్రువీకరణ పత్రం తప్పకుండా సమర్పించాలని సూచించారు.

డిపాజిట్‌తో పాటు 3 పోస్టు డేటెడ్ చెక్కులు సమర్పించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. వేలం పాటలు ఈ నెల 26 ఉదయం 11 గంటల నుంచి మార్కెట్ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. వివరాలకు కార్యాలయ పని వేళల్లో సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.

రుణాలకు అడ్డంకిగా సాఫ్ట్‌వేర్ సమస్య

కరకగూడెం: రాజీవ్ యువ వికాసంలో భాగంగా దివ్యాంగుల రుణాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆన్‌లైన్ చేయడానికి ప్రయత్నిస్తుండగా పాత ఆన్‌లైన్ దరఖాస్తులు మాత్రమే కనిపిస్తున్నాయని, దీనివల్ల కొత్త దరఖాస్తులు స్వీకరించడం లేదని దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షుడు జలగం కృష్ణ శుక్రవారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సమస్యను పరిష్కరించడానికి, రాజీవ్ యువ వికాసం సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే అనేక మంది దివ్యాంగులు రుణాలు పొందడంలో ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు.

ఘనంగా ప్రపంచ కవితా దినోత్సవం

అశ్వారావుపేటరూరల్: ప్రపంచ కవితా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అశ్వారావుపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భానుదయ సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో బాలకవి సమ్మేళాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి కాంప్లెక్స్ పరిధిలోని నెహ్రూనగర్, బీసీ కాలనీ, నందమూరినగర్ పాఠశాలలకు చెందిన 10 మంది బాల కవులు హాజరై కవితా పఠనం చేసి అలరించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం రామిశెట్టి బేబి పద్మ ఆధ్వర్యంలో బాల కవులతోపాటు, ప్రముఖ కవి సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు, మడిపల్లి వెంకటేశ్వరరావులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయునులు కర్మిషా తబస్సుం, రాణి, జ్యోతి పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహ సంబంధాలు

అశ్వాపురం: క్రీడా పోటీల వల్ల స్నేహసంబంధాలు బలోపేతమవుతాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య అన్నారు. తుమ్మలచెరువు, వెంకటాపురం గ్రామ పంచాతీయల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలను శుక్రవారం భిక్షమయ్య ప్రారంభించారు. నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యాక్షుడు గొల్లపల్లి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల రవి, తూము వీరరాఘవులు, కొండబత్తుల ఉపేందర్, గుర్రం చెన్నయ్య, బారాజు సంపత్, శశికాంత్ పాల్గొన్నారు.

అక్రమాలు వెలుగు చూసేనా..?

- ఉపాధి పనులపై క్షేత్రస్థాయి విచారణ పూర్తి
- నేడు సామాజిక తనిఖీ బహిరంగ విచారణ


ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

బూర్గంపాడు: మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై శనివారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో 17వ విడత సామాజిక తనిఖీ బహిరంగ విచారణ నిర్వహించనున్నారు. మండలంలోని 18 గ్రామపంచాయతీల్లో గత ఏడాది కాలంగా జరిగిన ఉపాధి హామీ పనులపై గ్రామపంచాయతీల స్థాయిలో ఆడిట్ బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి విచారణ నివేదికలు సిద్ధం చేశారు. ఈ నివేదికలపై గ్రామసభలు నిర్వహించారు. ఆడిట్ బృందాల నివేదికలు, గ్రామసభ నివేదికలపై మండల స్థాయిలో సామాజిక తనిఖీ బహిరంగ విచారణ జరగనుంది. ఆడిట్ బృందాల నివేదికలలో ప్రస్తావించిన అంశాలకు ఈజీఎస్ సిబ్బంది సమాధానాలు చెప్పాల్సి ఉంటుంది. గతంలో బహిరంగ విచారణలో అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయితే ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్స్, మేట్స్, కూలీల వద్ద నుంచి నగదు రికవరీలు చేశారు. కొందరు ఈజీఎస్ సిబ్బందికి షోకాజ్ నోటీస్‌లు, సస్పెన్షన్ ఆర్డర్‌లు కూడా జారీ చేశారు. రానురానూ సామాజిక తనిఖీ బహిరంగ విచారణ కూడా మొక్కుబడిగా సాగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మండలంలోని 18 గ్రామపంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బూర్గంపాడు, సారపాక గ్రామపంచాయతీలలో కొందరు పనులకు రాకుండానే వారికి మస్టర్స్ వేస్తున్నారని విమర్శలున్నాయి. గ్రామంలో లేకుండా హైదరాబాద్‌లో ఉంటున్నవారికి కూడా మస్టర్స్ వేసి వేతనాలు చెల్లిస్తున్నారనే ఆరోపణలున్నాయి. బూర్గంపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవటంతో మేట్‌లు ఇష్టానుసారంగా మస్టర్స్ వేసి అక్రమాలకు పాల్పడినట్లుగా చాలా ఆరోపణలున్నాయి. అసలు ఒక్క రోజు కూడా ఉపాధిహామీ పనులకు వెళ్లని వారికి వేతనాలు వారి బ్యాంకు ఖాతాలలో జమచేశారని విమర్శలున్నాయి. ఆడిట్ బృందాలు క్షేత్రస్థాయి విచారణలో ఈ అంశాలను గుర్తించారా, లేకుంటే అంతా బాగుందని నివేదికలు సిద్ధం చేశారా అనే విషయాలు బహిరంగ విచారణలో తేటతెల్లం కానున్నాయి.

ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు కొలతల ఆధారంగా వేతనాలు చెల్లిస్తారు. అయితే కొలతల విషయంలో కొన్ని గ్రూపులకు ఓ విధంగా, మరికొన్ని గ్రూపులకు మరో విధంగా వేతనాలు చెల్లిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. పనులు సరిగా చేయని కూలీలకు ఎక్కువ వేతనం, ఎక్కువ సమయం పనిచేసిన కూలీలకు తక్కువ వేతనాలు వస్తున్నాయనే విమర్శలున్నాయి. ఆడిట్ బృందాలు కొలతలను, పనులను పరిశీలించి నివేదికలు సిద్ధం చేశారు. బహిరంగ విచారణ చేసి అక్రమాలను వెలికి తీస్తారో లేదో వేచి చూడాలి.

అడవుల సంరక్షణ అందరి బాధ్యత

ప్రపంచ అటవీ దినోత్సవాన్ని అటవీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో సిబ్బంది బైక్ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల చేత అడవుల రక్షణపై ప్రదర్శన ర్యాలీలు చేపట్టారు. పలు చోట్ల మొక్కలు నాటారు. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వక్తలు మాట్లాడుతూ.. అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని, అప్పుడే మానవ మనుగడ సాధ్యమని అన్నారు. కార్యక్రమాల్లో అటవీశాఖ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


అశ్వారావుపేటరూరల్: డిగ్రీ కళాశాలలో అడవుల సంరక్షణపై విద్యార్థినుల ప్రదర్శన


చర్ల: ర్యాలీ నిర్వహిస్తున్న అటవీశాఖ అధికారులు, సిబ్బంది


కరకగూడెం: ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తున్న రేంజర్, సిబ్బంది


పినపాక: బయ్యారం క్రాస్ రోడ్ వద్ద మానవహారం నిర్వహిస్తున్న అటవీ అధికారులు


అశ్వాపురం: మానవహారంలో మాట్లాడుతున్న ఎఫ్ఆర్ఓ రమేష్


మణుగూరురూరల్: మాట్లాడుతున్న ఎఫ్ఆర్ఓ ఉపేంద్ర, తదితరులు

బొగ్గు లోడింగ్ కల్పించి ఆదుకోండి

సీఅండ్ఎండీ బలరాంనాయక్‌కు ఎమ్మెల్యే పాయం వినతి


సీఎండీ బలరాంనాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు, తదితరులు

మణుగూరుటౌన్: సింగరేణి కాలరీస్ మణుగూరులోని బొగ్గు లోడింగ్‌పై ఆధారపడుతున్న లారీ ఓనర్లు, డ్రైవర్లు లోడింగ్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, లోడింగ్ కల్పించి ఆధారిత కుటుంబాలను ఆదుకోవాలని సీఅండ్ఎండీ బలరాంనాయక్‌ను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో లారీ ట్రాన్స్‌పోర్ట్ అధ్యక్ష, కార్యదర్శులతో కలిసి సీఅండ్ఎండీని కలిసిన ఎమ్మెల్యే.. లారీల లోడింగ్‌పై పరోక్షంగా పనిచేస్తున్న 5వేల కుటుంబాలను లోడింగ్ కల్పించి ఆదుకోవాలని కోరారు. రూ.5కోట్ల సీఎస్ఆర్ నిధులను మణుగూరు అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించాలని, వివిధ కంపెనీలకు సంబంధించిన కోల్ పర్మిట్లను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. అదేవిధంగా సింగరేణి ఆధ్వర్యంలో కట్టువాగు, కోడిపుంజుల వాగు, మెట్ల వాగు చెరువులతో పాటు సింగారం చెరువులోని షిల్ట్‌లను రానున్న మే నాటికి తీయించాలని విజ్ఞప్తి చేయగా.. వెంటనే జీఎంతో మాట్లాడి సమస్య పరిష్కరించేలా చూస్తామని హామీనిచ్చారు. సీఎస్ఆర్ నిధుల మంజూరుకు ప్రతిపాదనలు అందించాలని తగిన ఆదేశాలిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పాలమూరి రాజు, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు బాల సత్యనారాయణ, కార్యదర్శి సురేందర్‌రెడ్డి, గోవింద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మలేరియా సర్వే

మణుగూరురూరల్: మండల పరిధిలోని పెద్దిపల్లి గ్రామంలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటా మలేరియా సర్వే నిర్వహించారు. పీహెచ్‌సీ సిబ్బంది గ్రామంలోని ప్రతీ ఇంటిని సందర్శించి అనుమానితుల నుంచి రక్తనమూనాలను సేకరించారు. అనంతరం మందులను పంపిణీ చేసి సూచనలు ఇచ్చారు. రాంప్రసాద్, కృష్ణ, శైలజ,వెంకటమ్మ, రోజా పాల్గొన్నారు.

నిర్మాణాలు పూర్తి చేయాలి

ములకలపల్లి: మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కో–ఆర్డినేటర్లు సైదులు, సతీశ్ తెలిపారు. మండలపరిధిలోని మాధారం ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్మిస్తున్న టాయిలెట్లను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాటాడారు. స్థానిక ఎమ్మార్సీలో దివ్యాంగులకు నిర్వహిస్తున్న ఫిజియోథెరపీని పరిశీలించారు.ఎంఈఓ సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఏఐ విద్య ప్రారంభం

భద్రాచలంటౌన్: పట్టణంలోని జగదీష్ కాలనీ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏఐ టీచింగ్‌తో పాటు లెర్నింగ్ ప్రోగ్రాంను శుక్రవారం ఎంఈఓ టి.రమ ప్రారంభించారు. పాఠశాల హెచ్ఎం రాజా శ్రీనివాస్, జయప్రకాష్, గీత ప్రవల్లిక, సందీప్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, నాగమణి, సైదులు, లక్ష్మి, అనురాధ, రామలక్ష్మి, సీత, మనీషా పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు..

దుమ్ముగూడెం: మండల తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. తహసీల్దార్ అశోక్‌కుమార్ చొరవతో ఈ పరీక్షలు నిర్వహించగా.. ల్యాబ్ సిబ్బంది ఉద్యోగుల నుంచి బ్లడ్ శాంపిల్స్ సేకరించారు. పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మల్లయ్య, ఆర్ఐలు కల్లూరి వెంకటేశ్వరరావు, నరసింహారావు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి(చండ్రుగొండ): మండలంలోని శాతినగర్ శివారు అటవీప్రాంతంలోని రజబ్అలీనగర్‌లో నివాసముండే గుత్తికోయలకు ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యసేవలు అందించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఈ శిబిరంలో డాక్టర్ ప్రియాంక పాల్గొని వారికి వైద్యపరీక్షలు చేశారు. ప్రత్యేకంగా గర్భిణులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ప్రకాష్‌రావు, సిబ్బంది ప్రేమలత, కల్యాణ్, జ్యోతి, ఆశకార్యకర్త సీతమ్మ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

బూర్గంపాడు: మోరంపల్లిబంజర ప్రధాన కూడలిలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీఓ జమలారెడ్డి ప్రారంభించారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు అన్ని గ్రామాల్లోని ప్రధానకూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి భవాని, స్థానిక నాయకులు సారెడ్డి దామోదరరెడ్డి, అలవాల సీతారామిరెడ్డి, చేతుల పెద్దరత్నం, సోము ఆదిరెడ్డి, కైపు నాగిరెడ్డి, బిజ్జం వెంకట్రామిరెడ్డి, ధనసరి శ్రీను, సత్యం, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

జగ్గారంలో..

పినపాక: ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో జగ్గారం గ్రామంలో శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఆదివారం అభ్యుదయ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగ్గలు ఆర్‌కె దొర ప్రారంభించారు. మణుగూరు ఏటూరు నాగారం వెళ్లేవారికి దాహార్తి కోసం దీనిని ఏర్పాటు చేశామని అన్నారు.

మునగ సాగుపై అవగాహన


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈఓ

మణుగూరుటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని చిన్నరావిగూడెం, కమలాపురం గ్రామాల్లో వ్యవసాయ మండల విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు శుక్రవారం మునగ పంట సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ.. మునగ పంట సాగు ద్వారా మంచి ఆదాయం పొందాలని, వ్యవసాయ యంత్రీకరణ పథకం ద్వారా రాయితీపై వ్యవసాయ యంత్రాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు మడకం సీతారాములు, మునిగెల భిక్షం, శ్యామల రామచంద్రు, తెల్లం ధర్మరాజు పాల్గొన్నారు.

రైతులపై కేసులు పెట్టడం గర్హనీయం

దమ్మపేట: ఢిల్లీ సరిహద్దుల్లో పలు సమస్యల పట్ల ఉద్యమం చేస్తున్న రైతులపై అక్రమ కేసులు బనాయించడం ప్రభుత్వానికి తగదని ఏఐయూకేఎస్ జిల్లా నాయకుడు అమర్లపూడి రాము హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని జమేదారుబంజర గ్రామంలో ఐక్య రైతు సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు రాము, ముద్దా భిక్షం, కల్లూరి కిషోర్‌లు మాట్లాడుతూ.. కార్పొరేట్ వ్యవస్థకు కొమ్ము కాస్తున్న కేంద్ర ప్రభుత్వం, రైతుల పట్ల వివక్షను చూపడం శోచనీయమని పేర్కొన్నారు. అనంతరం ఐక్య రైతు సంఘం నూతన మండల అధ్యక్షుడిగా కుంజా కాంతారావు, ఉపాధ్యాక్షుడిగా తాటి సత్యం, కార్యదర్శిగా వీరబాబు తదితర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తొడెం దుర్గమ్మ, కుర్సం ముత్యాలరావు, రాముడు, గిరి, మహేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల నిరసన


బూర్గంపాడు: మోరంపల్లిబంజర పీహెచ్‌సీ వద్ద ఆశా వర్కర్ల నిరసన


ములకలపల్లి: డాక్టర్ సాయికల్యాణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు

బూర్గంపాడు: తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆశవర్కర్లు ప్లకార్డులతో శుక్రవారం మోరంపల్లిబంజర పీహెచ్‌సీ వద్ద నిరసన చేపట్టారు. సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో.. యూనియన్ మండల కన్వీనర్ పాండవుల రామనాథం మాట్లాడుతూ.. ఆశవర్కర్లకు నెలకు కనీసం రూ.26 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ, బీమా సౌకర్యం కల్పించాలన్నారు. అనంతరం మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గుంటక కృష్ణ, బుచ్చమ్మ, తారాదేవి, చిట్టెమ్మ, కళావతి, భారతి,నాగమణి, కృష్ణవేణి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: తమ న్యాయమైన డిమాండ్లు, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఆశ కార్యకర్తలు పీహెచ్‌సీ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు ప్లకార్డులను పట్టుకుని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా మండల అధ్యక్షురాలు కె.భారతి మాట్లాడగా.. నాయకులు తిరుపతమ్మ, నాగమణి, చిలకమ్మ, మంగ, వెంకాయమ్మ, మంగ, విష్ణు పాల్గొన్నారు.

ములకలపల్లి: ఆశా వర్కర్లకు నెలకు రూ.26 వేలు వేతనం చెల్లించాలని తెలంగాణా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుబ్బా ధనలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో స్థానిక మంగపేట పీహెచ్‌సీ వైద్యాధికారి సాయికల్యాణ్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘ నాయకులు కొర్రి పద్మ, కొడిమె ఇందిర, తాటి దుర్గా, కుంజా కుమారి, కమల, నున్నా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట: తమ న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ.. ఆశావర్కర్లు శుక్రవారం మండల పరిధిలోని దమ్మపేట, పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నినాదాలు చేశారు. అనంతరం ప్రభుత్వ డాక్టర్లకు తమ సమస్యలపై వినతి పత్రాలను అందజేశారు. సీఐటీయూ నాయకులు పిట్టల అర్జున్, కొప్పుల శ్రీను, ఆశా వర్కర్లు సునీత, శారద, నాగమణి, శ్రీలత, మహాలక్ష్మి పాల్గొన్నారు.

ప్రశాంతంగా ‘పది’ పరీక్షలు

ఎస్సెస్సీ పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఆయా ప్రాంతాల్లో హాల్ టికెట్, ఇతర అవసరమైన వస్తువులతో విద్యార్థులు కేంద్రాలకు చేరుకున్నారు. వారి వెంట ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వచ్చి పిల్లలకు ధైర్యం చెప్పారు. హాల్ టికెట్లు చెక్ చేసుకున్న అనంతరం ఉపాధ్యాయులు వారిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి పంపించారు. పరీక్ష గదుల్లో అధికారులు, స్క్వాడ్‌లు మధ్య మధ్యలో తనిఖీలు చేశారు. కేంద్రాల వద్ద సీసీటీవీ కెమెరాలు, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


అశ్వారావుపేటరూరల్: పరీక్ష కేంద్రం వద్ద బారులు దీరిన విద్యార్థులు


అశ్వాపురం: మల్లెలమడుగు పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయులు


ములకలపల్లి: హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కేంద్రం వద్ద..


కరకగూడెం: హాల్ టికెట్ నంబర్లు చెక్ చేసుకుంటున్న విద్యార్థులు


మణుగూరుటౌన్: హాల్ టికెట్లు పరిశీలించి కేంద్రంలోకి అనుమతిస్తున్న ఉద్యోగి


భద్రాచలంటౌన్: హాల్ టికెట్ నంబర్లు చూసుకుంటూ..


చండ్రుగొండ: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రానికి హాజరవుతున్న విద్యార్థులు


పినపాక: పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న తహసీల్దార్ నరేష్


బూర్గంపాడు: ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రం వద్ద విద్యార్థుల సందడి


దుమ్ముగూడెం: నర్సాపురం కేంద్రం దగ్గర విద్యార్థుల విజయకేతనం..


చర్ల: సత్యనారాయణపురంలోని పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు..